
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 16, సెప్టెంబర్ 2024 పేజీలు - 8

## ముస్లీం సోదరులకు మిలాద్-ఉన్-నబీ శుభాకాంక్షలు



### మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ అర్బన్, మేజర్‌న్యూస్ : మహమ్మద్ ప్రవక్త జన్మదినమైన మిలాద్-ఉన్-నబీ సందర్భంగా ముస్లిం సోదరులు, సోదరీమణులందరికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.మహమ్మద్ ప్రవక్త బోధించిన సబ్ర్ (సహనం), సిద్క్ (సత్యనిష్ట), తహారత్ (పవిత్రత),జకాత్ (సహాయం), రహ్మ (దయ) అనే పంచ సూత్రాలు మానవీయ జీవితానికి బాటలు వేస్తాయని ఆయన అన్నారు. ప్రతీ ముస్లీం సోదరుడు ఆ ప్రవక్త ప్రవచించిన సన్మార్గాలను పాటిస్తూ. పవిత్ర మిలాద్-ఉన్-నబీ పండగను జరుపుకోవాలని మంత్రి సూచించారు.

# రాష్ట్రంలో 10 వేల 300 కోట్ల వరద నష్టం

- నష్టం అంచనాను కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపించాం
- ప్రభుత్వం వేగంగా స్పందించడం వల్లనే భారీ ఆస్తి, ప్రాణ నష్టం తప్పింది
- వారం రోజులలో సాగర్ ఎడమ కాలువకు పడగండ్ల పనులు పూర్తి చేస్తాం
- భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- నడిగూడెం వద్ద ఎడమ కాలువ గండి మరమ్మత్తులను, రెడ్లకుంట మేజర్ వద్ద గండి మరమ్మత్తుల పనుల పరిశీలన

కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలకు 10,300 కోట్ల నష్టం వాటిల్లిందని, నష్టం అంచనా నివేదికను కేంద్ర ప్రభుత్వానికి పంపించామని భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం వద్ద ఎడమ కాలువ పడ్డ గండి మరమత్తు పనులను మంత్రి సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. వారం రోజుల్లో గండి పూడ్చివేత పనులు పూర్తి చేసి రైతులకు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. తన రాజకీయ జీవితంలో ఇంతటి ప్రకృతి విపత్తులను చూడలేదన్నారు. భారీ వర్షాలతో భారీగా ఆస్తి ప్రాణస్టం జరగకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంత్రివర్గ సహచరులు అందర ముతగు రీతిలో స్పందించడం వలన సాధ్యమైందన్నారు. వరదలలో ప్రాణాలు కోల్పోయిన వారికి ఐదు లక్షల ఎక్స్ గ్రేషి యాను వెంటనే చెల్లించామని, ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని, పంట నష్టపోయిన వారికి ఎకరాకి 16,000 చెల్లిస్తామని మంత్రి ఉత్తం తెలిపారు. రైతులు అధైర్య పడవద్దని ప్రస్తా పంట నష్టం జరగకుండా వారం రోజుల్లో నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. అధికారులు ఈ వారం రోజులు రాత్రి మామూలు కష్టపడి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకు ముందు మంత్రి హెలికాప్టర్లో దిగి కారులో గండిపేట ప్రదేశానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తేజస్నందలాల్ పవర్, ఆర్డీవో సూర్యనారాయణ, ఎన్ ఎస్ పి జిల్లా, స్థానిక అధికారులు, రెవెన్యూ అధికారులు, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు నాయకులు పాల్గొన్నారు.





# విద్యార్థులను ప్రోత్సహించడం అభినందనీయం

### రాష్ట్ర అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్







**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ సెప్టెంబర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించడానికి నగదు బహుమతులు అందజేయడం చాలా అభినందనీయమని రాష్ట్ర కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం ట్రస్ట్ చైర్మన్, వ్యవస్థాపకులు ఎస్.వెంకటపతి అధ్యక్షతన జిల్లా కేంద్రంలోని మెడికల్ అసోసియేషన్ వెంకటపతి భవన్ లో నిర్వహించిన ఎన్ ఆర్ ఆర్ వెంకటపతి ట్రస్ట్ 34 వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ట్రస్ట్ ఏర్పాటు చేసి 33 సంవత్సరాలుగా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగడానికి ప్రోత్సహిస్తూ ఉపాధి లేని మహిళలకు స్వయం శక్తిగా ఎదగడానికి ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి నేటికీ 2 కోట్ల 70 లక్షల రూపాయలు ఖర్చు చేసి విద్యార్దులు, పేద మహిళకు కుట్టు మిషన్‌లు అందించి వారిని ఆర్థికంగా ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. 34వ వార్షికోత్సవ సందర్భంగా విద్యలో ప్రతిభ కనబరిచిన 12 మంది పద్మశాలి విద్యార్థులను ఎంపిక చేసి ఒక్కోక్క విద్యార్థికి 15 వేల రూపాయల చొప్పున నగదు బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. ఎన్‌ఆర్‌ఆర్ వెంకటపతి ట్రస్ట్ అధ్యక్షులు సిరిపోలు వెంకటపతి మాట్లాడుతూ ఇప్పటివరకు తమ ట్రస్టు సహాయం పొందిన వారిలో 18 ఎంబిబిఎస్, 105 ఇంజనీరింగ్, 123 టీచర్లు, 36 బి ఫార్మసీ, 21 ఎంబిఎ, 9 మంది ఐఐటీలు పూర్తి చేశారని అన్నారు. విద్యార్థులు కష్టం తో కాకుండా ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు పోశం రఘుపతి, ఎస్ పి టి మార్కెట్ చైర్మన్ చిలివేరు చంద్రయ్య,బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిరియాల యాదగిరి,ఎస్పిటి మార్కెట్ చైర్మన్ మిరియాల సోమయ్య,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ, సిరిప్రోలు రాధాకృష్ణ, శిరిప్రోలు నగేష్, లక్ష్మి, అనురాధ, తిరందాస్ సంతోష్ కుమార్, సిరిపోలు బిక్షమయ్య, వలకీర్తి శ్రీనివాస్, కర్నాటి మత్స్యగిరి, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్‌లో నాలుగు గేట్ల ద్వారా కొనసాగుతున్న నీటి విడుదల

నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ జలాశయం పై భాగంలోని ప్రాజెక్టులన్ని పూర్తిస్థాయి నీటిమట్టాలతో కలకలలాడుతూ విద్యుత్ ఉత్పత్తి అనంతరం దిగువ జలాశయాలకు నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో ఆదివారం నాడు కూడా నాగార్జునసాగర్ ప్రాజెక్టు జలాశయానికి ఇన్ఫోగా 78,752 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుంది. దీంతో సాగర్ ప్రాజెక్టు నాలుగు రేడియల్ క్రస్ట్ గేట్లను సుమారు 5 అడుగుల మేరకు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నట్లు ఎన్ఎస్పి అధికారులు తెలిపారు. సాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగుల గాను ప్రస్తుతం 509.00 అడుగుల నీటిమట్టం విలువ ఉంది. గరిష్ట స్థాయి నీటిమట్టం 312 టీఎంసీలకు గాను 312 టీఎంసీలను అధికారులు నిల్వ ఉంచారు. ఎడమ కాలువ ద్వారా పదివేల క్యూసెక్కులు, కుడికాలువ ద్వారా 46 97 క్యూసెక్కులు, నాలుగు క్రస్ట్ గేట్ల ద్వారా 32,400 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు, ఎస్ఎల్బీసీ ద్వారా 1800 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని అధికారులు పేర్కొన్నారు. సాగర్ ప్రాజెక్టు నుండి మొత్తం అవుట్ ఫ్లోగా 78,752 క్యూసెక్కులు కాగా శ్రీశైలం జలాశయం నుండి సాగర్ జలాశయానికి ఇన్ఫోగా 78,752 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుందని అధికారులు తెలిపారు.



సూర్య



### తెలంగాణ పీసీసీ అధ్యక్షులు

# బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం



రామన్నపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ టిపిసిసి అధ్యక్షునిగా బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు రామిని రమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారని, ప్రజల కోసం అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, ఆయన అన్నారు. టిపిసిసి అధ్యక్షులుగా బోమ్మమహేష్ గౌడ్‌ను నియమించినందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రామిని రమేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



తెలంగాణ టిపిసిసి అధ్యక్షునిగా బోమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా మాజీ జడ్పీటిసి పున్న లక్ష్మీ జగన్ మోహన్ హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజల సంక్షేమమే ముందుకెళ్తున్నారా, ప్రజల కోసం అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని, అన్నారు,టిపిసిసి అధ్యక్షులుగా బోమ్మమహేష్ గౌడ్ ను నియమించినందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పున్న లక్ష్మీ జగన్ మోహన్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



***తుంగతుర్తి :*** టీపిసిసి నూతన అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను కాంగ్రెస్ అధిష్టానం నియమించడం పట్ల కాంగ్రెస్ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన తుంగ తుర్తిలో విలేకరులతో మాట్లాడుతూ టిపిసిసి నూతన అధ్యక్షుడిగా నియమితుడై ప్రమాణ స్వీకారం చేయనున్న మహేష్ కుమార్ గౌడ్‌కు శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. నిరంతరం పార్టీ కోసం పనిచేస్తూ ఎల్లప్పుడూ కార్యకర్తలు అందుబాటులో ఉండడం ఆయన నైజం అన్నారు. కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందనే వారికి ఇది నిదర్శనం అన్నారు. టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకంతో బలహీన వర్గాలకు సముచిత ప్రాధాన్యం దక్కిందని అన్నారు.

# మీ ఊరిలో మెగా టెలిమేడిసన్ సేవలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం మాల్ వెంకటేశ్వర్ నగర్ శివ సాయి క్లినిక్‌లో జగదీశ్వర్ రెడ్డి ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్. ఎక్స్ పర్ట్ నిర్వాహకులు పాల్గొన్నారు. సుమారు వందమందికి ఉచితంగా టెలి మెడిసిన్ సేవలు, మందులు పంపిణీ చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. త్వరలోనే మాల్ సమీప గ్రామాలలో గ్రామ గ్రామాన మా టేలి మెడిసిన్ ఆర్ఎక్స్ పర్ట్.. సూపర్ స్పెషాలిటీ ఈ. క్లినిక్స్ సేవలు విస్తరిస్తామని వారు తెలిపారు. ఇప్పుడు మీ ఊరు నుండి మీ డాక్టర్ సమక్షంలో ప్రయాణ అలసట మరియు ఖర్చులు లేకుండా తక్కువ రుసుముతో పెద్ద నగరాలలో ఉన్న స్పెషలిస్ట్ డాక్టర్లతో నేరుగా సంప్రదించే అవకాశం మీకు కలిగిందని వారు తెలిపారు.

# గణపతి విగ్రహాల వద్ద పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు






వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం యూత్ సభ్యుడు స్నేహితుడు కీ.శే వేముల నరేష్ జ్ఞాపకార్థం అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున కాలనీ వాసులు గ్రామ ప్రజలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం అభినవ యూత్ సభ్యులు మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజల కు భక్తులకు అభినవ యూత్ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు అంతేకాకుండా ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన వేముల నరేష్ కుటుంబానికీ ఆ గణనాథుని ఆశీర్వాదాలు ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో అభినవ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కిట్స్‌లో ఘనంగా ఇంజనీర్స్ డే



కోదాడ, మేజర్‌న్యూస్ : విద్యార్థులు సాంకేతిక విద్యలో రాణించి మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఆశయాలను సాధించాలని కోదాడ కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ నీలా సత్యనారాయణ అన్నారు. ఆదివారం కిట్స్‌ఇంజనీరింగ్ కళాశాలలో మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఇంజనీర్స్ డేను ఘనంగా నిర్వహించి మాట్లాడారు. భారతదేశంలో నేటికీ చెక్కుచెదరని ఆనకట్టలు, వంతెనలు కట్టి భావిభారత ఇంజనీర్లకు స్ఫూర్తిని ఇచ్చిన మహనీయుడు విశ్వేశ్వరయ్య అని ఆయన మేధాశక్తిని స్మరించారు. ముఖ్య అతిథి కోదాడ పట్టణ ఏఈ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు కళాశాల యాజమాన్యం కల్పిస్తున్నసదుపాయాలను సద్వినియోగం చేసుకొని భావి భారత ఇంజనీర్లుగా ఎదగాలన్నారు. అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్ పార్వతి మాట్లాడుతూవిశ్వేశ్వరయ్య జలవనుల వినియోగానికి చేసిన కృషిని విద్యార్థినిలకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం పట్టణ ఏయి మల్లెల శ్రీనివాసరావు, ఎం ఆర్ టీ. ఏఈ పార్వతీలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నాగార్జున్ రావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.గాంధీ, వివిధ విభాగాధిపతులునరేష్ రెడ్డి, ఎజాజ్, స్రవంతిఅధ్యాపకులు అబ్దుల్ మన్నన్, నెట్వర్క్ అడ్మిన్ రమేష్ విద్యార్థినులు పాల్గొన్నారు.

### ఆశాజ్యోతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు బ్యాగ్స్ బుక్స్ పంపిణి

నడిగూడెం, మేజర్ న్యూస్ మండల లోని రామాపురం గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్ధులకు ఎన్.ఆర్ .ఐ. కరుణాకర్ సహకారం తో ఆశాజ్యోతి ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ వారు రూ 20 వేల విలువైన నోట్ బుక్స్ బ్యాగ్స్ విద్యార్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా పాఠశాల ప్రాధనోపాధ్యాయులు



ఉపేందర్ మాట్లాడుతూ ఆశాజ్యోతి ఫౌండేషన్ వారు పేద పిల్లలకు బ్యాగ్స్ నోట్ బక్స్ పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గరిడేపల్లి రామదాస్ ,వెలిగేటి సూదాకర్, రేపాకల రాంబాబు, చిత్తలూరి వీరబ్రహ్మం, బత్తిని శ్రీనివాస్,ఆరే రమేష్, ఎండి జానీ బేగం పాఠశాల సిబ్బంది, విద్యార్ధులు తదితరులు పాల్గొన్నారు.

# వేలం పాటలో లడ్డు దక్కించుకున్న ఎల్లారెడ్డి



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలో శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నెలకొల్పిన శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం 9 రోజులు పూజలు అందుకొని నిమజ్జనం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా లడ్డు వేలంపాట నిర్వహించగా గ్రామానికి చెందిన కందాటి ఎల్లారెడ్డి భారతమ్మ 66 వేల 116 రూపాయలకు వేలం పాటలో లడ్డు దగ్గించుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ పాడి పంటలు తో ప్రజలు ఆరోగ్యంగా సుఖ సంతోషాలతో ఉండి ప్రతి సంవత్సరం గ్రామ ప్రజలందరూ గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలను చల్లగా చూడాలని ఆ గణనాథుని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ యూత్ అసోసియేషన్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు

### తుమ్మల వీరారెడ్డి

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఆదివారం నల్గొండ పట్టణంలోని 20వ వార్డు పెద్ద బండ సెంటర్లో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ- ప్రజానాట్యమండలి శౌర్య యాత్ర బృందం చే కళా ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ దొరలు జాగిర్దారులు జమీందారులు గ్రామీణ ప్రజల మాన ప్రాణాలను దోచుకునే వారని అన్నారు. వారిపై చాకలి ఐలమ్మ ఆరుట్ల కమలాదేవి మల్లు స్వరాజ్యం లాంటి వారెందరో వీరులు తిరుగుబాటు చేసి తిప్పికొట్టారని అన్నారు వెట్టి చాకిరి చేయించుకున్నారని అన్నారు దొడ్డి కొమరయ్య అమరత్వంతో తెలంగాణ పోరాటం ఆయుధాలు చేతబట్టి నిజాం రాజును దొరల భూస్వాములను తరిమికొట్టి నారని అన్నారు. దోపిడీకి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం మత కొట్లాటగా చిత్రీకరిస్తున్న బిజెపి విధానాన్ని తిప్పి కొట్టాలని అన్నారు. 4000 మంది నాటి పోరాటంలో అమరులై, 3 వేల గ్రామాలు విముక్తి చేసి గ్రామ స్వరాజ్యాలు ప్రకటించడం జరిగిందన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలపై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కట్టా నరసింహ, ఆలిండియా లాయర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి అనంతుల శంకరయ్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, సయ్యద్ హాశం, పట్టణ కార్యదర్శి ఎండి సలీం, జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, తుమ్మల పద్మ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, పాక లింగయ్య దండెంపల్లి సరోజ, బూతం అరుణ,సలివొజు సైదాచారి, మధు,గంజి నాగరాజు గౌతమ్ రెడ్డి సిఐటియు జిల్లా కోశాధికారి బాణాల పరిపూర్ణ చారి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేల్పుల వెంకన్న, రాష్ట్ర కమిటీ సభ్యురాలు చింతల విజయ, సిపిఎం పట్టణ నాయకులు మన్నె శంకర్ తెలకలపల్లి శ్రీను, రాధాకృష్ణ, మంజుల బొల్లు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# జిట్టా బాలకృష్ణరెడ్డికి నివాళులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : భువనగిరి ముద్దుబిడ్డ, తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి సంతాప సభలో వెల్లంకి గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమ నాయకులు, నకరేకంటి అశోక్, నకరకంటి రవి, సతీష్ పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# వేముల విప్లవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కుమారుడు వేముల విప్లవ్ లండన్ పర్యటనకు వెళ్తుతున్న సందర్భంగా ఆదివారం నకిరేకల్ లోని ఫామ్ హౌస్‌లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు పున్న జగన్మోహన్, రామన్నపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సిరిపురం గ్రామ శాఖ అధ్యక్షులు సిరిగిరెడ్డి నర్సిరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

### నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న

# ప్రైవేటు పాఠశాలల పై చర్యలు తీసుకోవాలి

## డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండలంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి అని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ ప్రైవేటు పాఠశాలలు నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలలు నిర్వహిస్తున్నారని సమాచారం తెలుసుకుని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రవేటు పాఠశాలలు ప్రభుత్వా నిబంధనలను తుంగలో తొక్కి, వారి ర్యాంకుల కోసం విద్యార్థుల జీవితాలతో పాఠశాలల యాజమాన్యాలు చెలగాటం ఆడుతున్నాయని విమర్శించారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రేమ్ సాగర్, శివ, డివైఎఫ్ఐ నాయకులు పగిల్ల మధును, వంశీ, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిరోధక టీకాల ఇంటింటి సర్వే

తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : తుర్కపల్లి మండలం పల్లె పహాడ్ గ్రామంలో క్షయవ్యాధి నిరోధక టీకాల ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాహుల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో ఇంటింటికి సర్వే నిర్వహించి క్షయ వ్యాధి నివారణ కోసం టీకాల పంపిణీ కోసం సర్వేను నిర్వహించినట్టు తెలిపారు. దశల వారీగా బీసీజీ టీకాను



అందజేయనున్నట్టు తెలిపారు. ప్రతి నెల నిర్వహించే సమావేశంలో భాగంగా సర్వేను నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి, ఎంపీ హెచ్ ఏ ఫిమేల్ కరీంబి, ఆశా వర్కర్లు మంజుల, భాగ్యశ్రీ, స్వరూప, విజయ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత గణేష్ గౌడ్ జన్మదిన వేడుకలు



రాజాపేట, మేజర్‌న్యూస్ : మండల యువజన కాంగ్రెస్ నాయకుడు డొంకెన గణేష్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, స్నేహితుల శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి. శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బేతి గోపాల్, డొంకెన బాలరాజ్, జర్నలిస్ట్ మీస వెంకటేశం, కట్కం జ్ఞానేశ్వర్, బింగి శివానంద్, దుబ్బాసి కుమారస్వామి, డొంకెన మహేందర్ గౌడ్, సీత భరత్ తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షుని ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ నాయకులు



రాజాపేట, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షునిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమం ఆదివారం గాంధీభవన్‌లో నిర్వహించగా రాజపేట మండల అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# సీతారాం ఏచురి మరణం ప్రజా ఉద్యమలకు తీరని లోటు

## ఎడ్ల సైదులు

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : మూర్ఖిస్టు యోధుడు, సిపియం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మరణం దిగ్భ్రాంతికరం. అభ్యుదయ ప్రజాతంత్ర ఉద్యమాలకు తీరని లోటని టిఎస్ యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎడ్ల సైదులు, పెరుమాళ్ళ వెంకటేశంలు నివాళులర్పించారు. గురువారం మధ్యాహ్నం మరణించిన కామ్రేడ్ సీతారాం ఏచూరితో విద్యారంగానికి, ఉపాధ్యాయ ఉద్యమానికి విడదీయ లేని అనుబంధం ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యుటిఎఫ్, జాతీయ స్థాయిలో ఎస్టీఎఫ్ఐ నిర్వహించిన విద్యాసదస్సులు, మహాసభల్లో ఎస్ఎఫ్ఐ అధ్యక్షునిగా, సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యునిగా పాల్గొని స్ఫూర్తిదాయక ఉపన్యాసాలతో ఉపాధ్యాయులను ఉత్తేజపరిచారు. రాజ్యసభ సభ్యునిగా యుపిఎ - కాలంలో నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ రూపకల్పనలోనూ, విద్యాహక్కు చట్టం సాధనలోనూ క్రియాశీలక పాత్ర పోషించారు. జాతీయ విద్యావిధానం - 2020 తో విద్యలో కేంద్రీకరణ, వ్యాపారీకరణ, మతీకరణ పెరిగి పేదలకు విద్య మరింత దూరమౌతుందని ప్రకటించారు. పెన్షన్ ప్రైవేటీకరణలో భాగమే జాతీయ పెన్షన్ విధానమని దానిని రద్దు చేసేదాకా పోరాడాలని పిలుపునిచ్చారు. పిఎఫ్ ఆర్ డిఎ బిల్లును పార్లమెంటులో ఆమోదం పొందకుండా పదేళ్ళపాటు అడ్డుకోవటంలో సీతారాం ఏచూరి ముందున్నారు. సీతారాం మరణం పట్ల టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పక్షాన ఘనంగా నివాళులర్పిస్తున్నాము. వారి కుటుంబ సభ్యులకు, సిపిఎం పార్టీకి సానుభూతిని తెలియజేస్తున్నాము.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కృష్ణ రాయనిపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపంలోఒక యువకుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందగా ఆ గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. చింతపల్లి పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం పండుగ ఉత్సహంలో ఉన్న ఆ యువకుడు గణేష్ మండపంలో లైట్ బిగిస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కృష్ణరాయనపల్లి గ్రామానికి చెందిన కారింగ్ రామచంద్రం -లక్ష్మమ్మ పెద్ద కుమారుడు కారింగ్. వర్ధన్ గౌడ్ (21)చెందిన హైదరాబాద్ లో బి టెక్ చదువుతున్న యువకుడు వినాయక చవితి సందర్భంగా గ్రామంలోని వినాయక మండపంలో విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబంలో తీరని విషాదం నింపింది. తమ కండ్ల ముందే యువకుడు విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. కారింగ్ రామచంద్రం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తము దేవరకొండ ప్రభుత్వ హాస్పిటల్‌కి మృతదేహాన్ని తరలించారు.

# కబేలాలకు కొడెదూడలు తరలింపు

## గోశాలకు తరలించిన చింతపల్లి పోలీసులు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : నాగార్జునసాగర్ హైవే చింతపల్లి వద్ద పోలీసులు తని ఖీలు నిర్వహించారు. చింతపల్లి వద్ద నాగార్జునసాగర్ హైదరాబాద్ హైవే పైన చింతపల్లి గ్రామ శివారులోని వాహన తనిఖీ నిర్వహిస్తుండగా ఇబ్రహీంపట్నం మండలం, పోచారం గ్రామానికి చెందిన బైకాని లింగం కొండమల్లేపల్లి సంతలో నాలుగు కోడెదూడలు, ఐదు ఆవులు కొనుగోలు చేసి వాటిని టీఎస్ 30 టి ఏ 7592 నెంబర్ గల అశోక్ లేలాండ్ గూడ్స్ క్యారియర్‌లో వేసుకొని ఎలాంటి మేత, నీళ్ళు ఇవ్వకుండా తాళ్ళతో బిగ్గరగా కట్టి వేసి హైదరాబాద్‌లో వధించుటకు అక్రమంగా తీసుకెళ్తుండగా పట్టుబడి చేసి అట్టి క్యారియర్‌ను సీజ్ చేసినట్లు చింతపల్లి ఎస్ఐ బి.యాదయ్య తెలిపారు. సదరు బైకాని లింగం, గూడ్స్ క్యారియర్ యొక్క డ్రైవర్ అయినా గంటల గణేష్ పై చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేయడం జరిగింది. పట్టుబడి చేసిన 9 కోడెదూడలు, ఆవులను వెటర్నరీ డాక్టర్ వద్ద పరీక్షలు నిర్వహించి, వాటిని తదుపరి పెంపకం గురించి గోశాలకు తరలించినట్లు చింతపల్లి పోలీసులు తెలిపారు.

# కలుషితమవుతున్న మిషన్ భగీరథ నీరు

## రోగాల బారిన పడుతున్న ప్రజలు

## పట్టించుకోని అధికారులు



బీబీనగర్, మేజర్,న్యూస్ : మండలకేంద్రంలో పడమటిసోమారం రోడ్డు శ్రీయామ్ కంపెనీ సమీపంలో ఉన్న మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద గత కొన్ని రోజులుగా అండర్‌డ్రైనేజీ పగిలి మురికి నీరు బయటకు చేరి మిషన్ భగీరథ నీటిలో కలిసి కలుషితమవుతుంది.మిషన్ భగీరథ ట్యాంక్ వద్ద మురికి నీరు చేరడంతో పందులు,పశువులు సంచరించి మురికి నీరు మేన్‌వాల్ నిండి పైపుల ద్వారా ట్యాంక్‌లోకి చేరుతుంది.ట్యాంక్‌లోని నీటిని ఇంటింటికి నల్లా నీరు ద్వారా పంపడంతో స్థానికులు త్రాగి రోగాల బారిన పడుతున్నామని ఆరోపిస్తున్నారు. అసలే దోమల కారణంగా డెంగ్యూ వ్యాధితో సతమతమవుతున్న ప్రజలు మురికి నీటిలో మరిన్ని దోమలు చేరి డెంగ్యూ మరింత వ్యాప్తి చేందుతుందని,దానికి తోడు తాగునీరు కూడా కలుషితం అవుతుండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు.దీనికి సంబంధించిన మిషన్ భగీరథ,గ్రామపంచాయతీ అధికారులు చూసి చూడనట్లు వ్యవహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైన వెంటనే సంబంధిత అధికారులు అండర్‌డ్రైనేజీ పైపుల మరమ్మతులు చేపట్టి మిషన్ భగీరథ పైప్‌లైన్ పరిశుభ్రపరిచి మంచి నీరు అందించి ప్రజల ఆరోగ్యం కాపాడాలని పలువురు కోరుకుంటున్నారు.

# కోదాడలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఘన స్వాగతం



కోదాడ, మేజర్‌న్యూస్ : ఇటీవల కోల్సిన వర్షాలకు నడిగూడెం మండలం రామచంద్రపురం వద్ద ఎడమ కాలువ పడ్డ గండి పనులు పరిశీలించి అక్కడి నుండి హెలికాప్టర్లో కోదాడకు వచ్చిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి మున్సిపల్ చైర్‌పర్సన్ సామినేని ప్రమీల రమేష్, పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు, వంగవీటి రామారావు, చింతలపాటి శ్రీనివాస్, ఎస్.కె బషీర్, రావెళ్ల కృష్ణారావుతో పాటు పలువురు నాయకులు, నీటిపారుదల రెవెన్యూ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కనుండి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి రోడ్డు మార్గాన రెడ్లకుంట మేజరుకు పడ్డ గండిని పరిశీలించేందుకు వెళ్లారు.

# కరివిరాల మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా సాయి ఈశ్వరి



నడిగూడెం మండల కరివిరాల మెడల్ స్కూల్ ప్రిన్సిపాల్ గా సాయి ఈశ్వరి బాధ్యతలు చేపట్టారు. ఆమె గతంలో మునగాల మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ గా పని చేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యయులు, తల్లి దండ్రుల సహకారంతో పాఠశాలలో విద్యాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నూతనంగా బాధ్య తలు చేపట్టిన ఆమెక పాఠశాలలో ఉపాధ్యాయులు సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే కార్యాలయ వినాయకుడి నిమర్జనం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కార్యాలయంలో నెలకొల్పిన వినాయకుడికి ఘనంగా తొమ్మిది రోజులు పూజలు నిర్వహించారు. ఆదివారం రోజు సాయంత్రం తొమ్మిది రోజులు పూజలు అందుకున్న గణనాథుడికి ఘనంగా నిమర్జనం కార్యక్రమం నిర్వహించారు. యాదగిరిగుట్ట మండలంలోని సైదాపూర్ గ్రామ చెరువులో వినాయకుడిని నిమర్జనం నిర్వహించారు. ఈ వినాయకుడి నిమర్జనంలో వ్యక్తిగత సహాయకులు ఉపేందర్, రమేష్, బలరాం, సంతోష్, శ్రీకాంత్, పిఆర్ఓ ఆదిమూలం సురేష్, పట్టణ పన్నీరు భరత్, హరిప్రసాద్, ఉత్తేజ్, నరేష్,విజయ్, భరత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చైతన్య యాత్రకు బయలుదేరిన ఉద్యమకారుల ఫోరం



వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం చైతన్య యాత్రలో భాగంగా ఉమ్మడి నల్గొండ జిల్లా లో నిర్వహిస్తున్న చైతన్య యాత్రలకు వలిగొండ మండలం నుండి బయలుదేరుతున్న సందర్భంగా ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్‌కు తెలంగాణ ఉద్యమకారుల పోరం మండల కమిటీ ఆధ్వర్యంలో మహిళ అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ సీనియర్ నాయకులు శీలం స్వామి ఆధ్వర్యంలో క్రిస్టఫర్‌కు శాలువా కప్పి పూల మాల వేసి సన్మానం చేశారు అనంతరం చైతన్య యాత్రను విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మల్లం వెంకన్న మట్టి రమేష్ పబ్బు లక్ష్మయ్య గంధమల్ల బాలయ్య గంగాధరి సత్తయ్య ఐటిపాముల పుష్పమ్మ గంగాధరి గోపాల్ ఏ స్వామి మట్టి లింగయ్య స్వరూపంగా గణేష్ మట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు అనంతరం ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఉమ్మడి నల్గొండ జిల్లా ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శిగా జోగు అంజయ్యను నియమిస్తూ ఆదివారం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో అంజయ్యకు నియాక పత్రం అందజేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

వలిగొండ, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని నాతాళ్ళగూడెం గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురైన కౌడే రాగిణి తండ్రి దేవేందర్ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయనిధి కింద భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు పల్సం బాలరాజు చేతుల మీదగా 20వేల



రూపాయల చెక్కు ను ఆదివారం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉల్లిపే మల్లేశం, మాజీ ఎంపిటిసి ఉద్దగిరి భాస్కర్, ఉపాధ్యక్షులు పొట్టొల్ల పాండు, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కౌడే సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఉద్దగిరి సంజీవ, కోరబోయిన రాజయ్య,కాంగ్రెస్ సీనియర్ నాయకులు జెట్ట నరసింహ, మోటే నరసింహ, మోటే నాగార్జున,రేగు శ్రీశైలం, యాదగిరి,నారి మల్లేశం, చంద్రమౌళి పల్సం రామదాసు,రేగు అనిల్, పరమేష్, మోటే దానయ్య పాల్గొన్నారు.

# యాదాద్రి ఆలయంలో విశేష పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు ఆదివారం సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ పెరిగింది. ధర్మ దర్శనానికి నాలుగు గంటల సమయం ప్రత్యేక దర్శనానికి రెండు గంటల సమయం పడుతుంది. యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దర్శించుకోవడానికి క్యూలైన్లలో భక్తులు భారీ తీరారు. ఉదయం నుండి స్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ పెరిగింది. భక్తుల రద్దీ కారణంగా ఆలయంలో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారిని నేరుగా దర్శించుకునేందుకు భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. ఉభయ దర్శనముల ద్వారా ఆలయంలోకి అనుమతి కనిపిస్తున్నామని ఆలయ అధికారులు తెలిపారు. ఆదివారం వచ్చిన ఖజానా. 40,05,735.

# విశ్వహిందూ పరిషత్ అఖిల భారతీయ విశేష సంపర్క విభాగ సమావేశం

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో విశేష్ సంపర్క విభాగం సమావేశం జరిగాయి. ప్రముఖ్ తెలంగాణ స్టేట్ డాక్టర్ జి.వెంకటేశ్వర రాజు మాట్లాడుతూ రాబోయే ఈ సంవత్సరం మొత్తం కాలంలో నిర్వహించాల్సిన కార్యక్రమాల గురించి మాట్లాడుకోవడం జరిగింది. కార్యకర్తగా మనం హిందుత్వాన్ని, మన హిందూ ధర్మాన్ని కాపాడుకోవాలి తన మన తత్వంతో పని చేయాలనే భావన ఉండాలి. ఈ సమావేశంలో మతాంత్రీకరణ, గో వద నిషేధం, హిందువుల పైన జరుగుతున్న దాడుల పట్ల దృష్టి పెట్టల్సిన అవసరం ఉంది. ఏదైతే వెస్ట్ బెంగాల్, కేరళ, పంజాబ్, రాజస్తాన్, కాశ్మీర్ రాష్ట్రాలలో జరుగుతున్న విషయాలను ఆలోచించి హిందూ ధర్మానికి విఘాతం కలగకుండా పని చేయాల్సిన అవసరం ఉందని ప్రేరణ నిచ్చారు. ఉదాహరణ జైనూర్‌లో జరిగిన గిరిజన మహిళపై పాశవిక చర్యను అంతేకాకుండా గిరిజన ప్రాంతాలలో జరుగుతున్న లవ్ జియాదులను అడ్డుకునే బాధ్యతలను మన కార్యకర్తల మీద ఉందని అన్నారు. భవ్య భారత దేశం గురించి ఆలోచించాలి అని పిలుపునిచ్చారు. రాబోయే సంవత్సర కాలంలో చేయాల్సిన విధివిధానాల గురించి చర్చించుకోవడం జరిగింది. రాష్ట్రానికి ఇద్దరు ముగ్గురు చొప్పున వచ్చారు భారతదేశ నలుమూలల నుంచి వచ్చారు అందరికీ ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ సంఘటన ప్రధాన కార్యదర్శి బజరంగ్ లాల్ బాగడా, అంబరీష్ సింగ్ జి, సంజయ్ ధవలేకర్ జి, క్షేత్ర విశేష సంపర్క విభాగము, దక్షిణ క్షేత్ర ప్రముఖ తెలంగాణ విశేష సంపర్క ప్రముఖు డాక్టర్ జి.వెంకటేశ్వర్ రాజు, తోట భాను ప్రకాష్, గూడూరు మహేందర్ రెడ్డి పాల్గొన్నారు.





# గణపతి విగ్రహాల వద్ద పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు





నల్గొండ అర్బన్, మేజర్‌న్యూస్ : అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి, డిఎస్పీ శివరామ్ రెడ్డి. నల్గొండ పట్టణంలోని 48వ వార్డు ఎన్.జి.కాలనీలోని వినాయక విగ్రహం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఆ భగవంతుని దీవెనలతో ప్రజలందరి జీవితాల్లో విఘ్నాలు తొలగి సుఖ శంతుం తులతో సుభిక్షంగా ఆయువు ఆరోగ్యాలతో ఉండాలని వినాయకుణ్ణి కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ యమా కవిత దయాకర్ కాలని అధ్యక్షుడు నాంపల్లి మనోహర్,పరేపల్లి శ్రీనివాస్, సోమిరెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తరుణ్, రాజు, సోమయ్య,గణేష్, చైతన్య, భక్తులు కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**బీబీనగర్ :** మండలంలోని అన్నంపట్ల గ్రామంలో గౌడ్స్ సంఘం ఆధ్వర్యంలో



ప్రతిష్టించిన గణపతి పూజలో రైతు సమన్వయ సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బొక్క జైపాల్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం సభ్యులు,గ్రామ ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్ :** మండలకేంద్రంలో గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండల



కేంద్రంలో పలు వార్డులలో వివిధ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాల వద్ద ప్రత్యేక పూజలు,అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ఆర్యవైశ్య మహసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ గోళి నరేందర్ రెడ్డిలు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పంజాల పెంటయ్య గౌడ్,మాజీ వార్డు సభ్యులు పంజాల సురేష్ గౌడ్,బెండె ప్రవీన్, సామల వేణు,టంటం రఘు, గోరుకంటి నరేష్,పొట్ట అంజి,రొడ్డ శ్రీనివాస్, నాయుకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, మంగ అశోక్,సోమ ముత్యాలు,మంగ లింగేష్,పేరబోయిన బస్వరాజ్,పంజాల ప్రవీన్, రొడ్డ సంతోష్,దేవరుప్పల శ్రీధర్,యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

**రామన్నపేట :** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన శ్రీ గణపతి



మండపం వద్ద ఆదివారం మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాగణపతి హొమము అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పు ఈశ్వరయ్య, మండల ఆర్యవైశ్య సంఘం భవన కమిటీ గౌరవ అధ్యక్షులు విజయానందం, వాసవి భవన్ అధ్యక్షులు కొంపెల్లి సురేష్, పట్టణ కమిటీ అధ్యక్షులు తమ్మిశెట్టి సందీప్ కుమార్, లక్ష్మాపురం మాజీ సర్పంచ్ ఉప్పు ప్రకాష్,కొత్తమాసు మధుసూదన్, డోగిపర్తి సుభాష్, నవీన్ కుమార్ శ్రీనివాస్ రంగా రవీందర్, కొత్త మాసుకైలాసం, కృష్ణమూర్తి, సుధాకర్, ఉప్పు వెంకటేశం, ఉప్పు శ్రీనివాస్, కోంపల్లి రామ్,శీలా నాగభూషణం, కొంపల్లి వెంకటేష్, కొంపల్లి సత్తయ్య, కోంపల్లి నర్సింహా, రాంప్రసాద్, కొంపెల్లి సుమలత, తమ్మిశెట్టి జ్యోతి, విజయ నిర్మల తదితరులు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** ప్రతి ఒక్కరూ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని మత్స్యకర



పారిశ్రామిక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు అన్నారు. శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో శ్రీనగర్ కాలనీ వాసుల ఎనిమిదోవ గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నప్రాసద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మత్స్యకర పారిశ్రమిక సహకార సంఘాల జిల్లా అధ్యక్షులు పాశం సంజయ్ బాబు హాజరై మాట్లాడుతూ ప్రతి ఒక్క యువతీ యువకులు ఆధ్యాత్మికను అలవర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమనికి జయశ్రీ ఫంక్షన్ హల్ ఎలామోని ఆగయ్య-జయమ్మ, ఎలమోని శ్రీకాంత్-మమత, ఎలమోని శ్రీనాథ్ కావ్య అన్నప్రసాద కార్యమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్ రెడ్డి, లింగస్వామి, రమేష్ చారీ, యాదగిరి కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

**స్నేహ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**



చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని భవాని నగర్ సీతారామచంద్ర స్వామి దేవస్థానం దగ్గరలోని స్నేహ యూత్ అసోసియేషన ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అన్నప్రసాద పోషకులు డా. శ్వేతా ప్రియాంక - సుధీర్ మొగుదాల రమేష్ గౌడ్ - సాహితి, నారేడ్డి రాజిరెడ్డి రచ్చ వెంకటరమణ - పద్మావతి బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ వాణి మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్ - పద్మావతి, వారి ఆధ్వర్యంలో అన్నప్రసాద కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండపం దాత వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ - లత, విగ్రహ దాత 11 వ వార్డ్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు- గాయత్రి, స్టేజ్ దాత గోషిక వినయ్ కుమార్, లడ్డు దాత అన్నేమోని పాండు, చింతల దామోదర్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, దండ అరుణ్ కుమార్, మంచికంటి భాస్కర్, బొబ్బిల్ల మురళీ, మునుకుంట్ల జంగయ్య గౌడ్, చింతకింది అంజయ్య, యూత్ సభ్యులు గుజ్జులా శ్రీనివాస్ రెడ్డి, తూర్పునూరి మల్లేష్ గౌడ్, చింతల తిరుమల్ రెడ్డి, వరగంటి నరసింహ,మామిడి రాములు,మామిడి శివ కుమార్, పాలకుర్ల గణేష్, తోర్పునూరి పరమేష్, చింతల శశిందర్ రెడ్డి, వర్కల రాకేశ్ పాల్గొన్నారు.

**మునుగోడు :** మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవిగూడెం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆంజనేయ స్వామి గుడి వద్ద శివాజీ యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి యువజన కాంగ్రెస్ నాయకులు బీసం విజయ్ కుమార్ ఆదివారం రూ.10,000 విరాళాన్ని ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేసినారు. అనంతరం విజయ్ దంపతులు



గణనాథునికి ప్రత్యేక చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు జంగిలి నాగరాజు, శ్రీకాంత్, వినయ్, సాయి దీరాజ్, శ్రీశైలం, నవీన్, గణేష్,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

**పాలకీడు :** మండలం జాన్పహాడ్ దర్గా గ్రామంలో దర్గా యూత్ ఆధ్వర్యంలో



వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కమిటీ సభ్యులు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్.వి సుబ్బారావు, మరియు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ విచ్చేసి విఘ్నేశ్వరుడికి పూజలు చేసి, కొబ్బరికాయలు కొట్టి స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి తదుపరి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు మాట్లాడుతూ విగ్నాలను తొలగించే విగ్నేశ్వరుడు ప్రజలకు సుఖశాంతులు కలిగించాలని అన్నారు. నిమజ్జన సమయంలో ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని వారు కోరారు, తదుపరి మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ మాట్లాడుతూ దర్గా యూత్ చేస్తున్నటువంటి గణపతి నవరాత్రి ఉత్సవాల కార్యక్రమానికి మనమందరము ప్రోత్సహించి, సహకరించి ఈ కార్యక్రమాన్ని నిమజ్జనం అయ్యేంతవరకు మనమందరము సహకరించాలని అందర్నీ కోరుకుంటున్నాను అని అన్నారు, ఈ కార్యక్రమంలో దర్గా యూత్ కమిటీ సభ్యులు ముఖ్య అతిథులుగా విచ్చేసిన వారికి శాలువాలతో ఘనంగా సన్మానించారు, ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎన్ వి సుబ్బారావు మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ జాన్ పహాడ్ దర్గా పూజారి సయ్యద్ జానీబాబా పాలకవీడు మండల కాంగ్రెస్ నాయకులు, మరియు విగ్రహ దాత వెచ్చా సందీప్ కుమార్, గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్యా శోభన్ పిడమర్తి ప్రేమ్ కుమార్, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

**యాదగిరిగుట్ట :** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం



యాదగిరిపల్లిలో పలు ఆలయాల్లో, వినాయకుడి మండపాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండేం సంజీవరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల, పట్టణ నాయకులు, యాదగిరిపల్లి ప్రజలు ఉన్నారు.

**నాగారం :** నాగారం మండలంలోని పేరబోయినగూడెంలో రేఖ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ట్రస్ట్ ఫౌండర్ రేఖ బోయలపల్లి ఆదివారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సుమారు 500 మందికి పులిహోర ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డైరెక్టర్ మడ్డి పద్మ, పాక వీరేష్ యాదవ్, పేరబోయిన ఉప్పలయ్య, ఉప్పుల భాస్కర్, సందీప్, మణి, ప్రశాంత్, అఖిల్, లింగరాజు, అరుణ్, ఉదయ్, వేణు, దినేష్, నవదీప్, పెసర మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తే సహించేది లేదు

## సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నరసింహ




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ సాయుధ పోరాటాన్ని స్మరించుకుంటూ గత వారం రోజుల నుంచి సిపిఐ హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో వివిధ రూపాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటి నరసింహ మాట్లాడుతూ ... నిజాం రాచరిక పాలనకు, కరుడు గట్టిన భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా సాగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తూ వాస్తవ చరిత్రను చీకటి పొరల్లోకి నెట్టాలనుకుంటున్న బిజెపి ఆటలు సాగనీయమని అన్నారు. భూస్వామ్య వర్గం గ్రామాలలో ప్రజల పైన బలవంతపు పన్నులు వేసేవారు,వెట్టి చాకిరి చేయాల్సిన పరిస్థితిని సృా ఎష్టించారు. రైతులు పండించిన పంటలపై వారికి అధికారం లేకుండా భూస్వాముల గుండాలు పండిన పంటను దోచుకునే వారు. కుల మతాలకతీతంగా ఉచితంగా భూస్వాములు తమ ఇండ్లలో,పంట పొలాలలో, శుభకార్యాలయాల్లో పనులు బలవం తంగా చేయించుకునేవారు. నిజాం పరిపాలనలో మీటింగులు పెట్టుకునే హక్కు లేదు. ప్రజా వ్యతిరేక విధానాలపై మాట్లాడే గొంతుకలను అణిచివేసేవారు. కవులు రచయితలు, జర్నలిస్టులు, మేధావులు తమ కళాలకు గళాలకు పదును పెట్టి రాచరిక వ్యవస్థ పైకి పోరాడటానికి ప్రజలను సిద్ధం చేశారు. ఆనాడు ఆంధ్ర మహాసభ, గుత్పల సంఘం గ్రామాలలో ప్రజలను ఆర్గనైజ్ చేసి కమిటీలను నిర్మాణం చేశారు. ప్రజలు తమ చేతికి దొరికిన కర్రలు, కట్టెలు, బరిసెలతో పోరాటం సాగించటం కష్టమని భావించిన కమ్యూనిస్టు పార్టీ సాయుధ పోరాటానికి పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపునిందుకొని వేలాదిమంది ప్రజలు లక్షల ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్నారు. నిజాం సర్కార్ ప్రజా పోరాటాల ముందు తలవంచని పరిస్థితి ఏర్పడింది .అప్పటికే అధికారంలో ఉన్న కేంద్ర ప్రభుత్వం పటేల్ సైన్యం ఎలాగైనా తెలంగాణ ప్రాంతాన్ని కమ్యూనిస్టుల చేతుల్లోకి పోవద్దని కుప్పకూలే దశలో ఉన్న నిజాంతోని ఒక ఒప్పందాన్ని కుదుర్చుకొని అతనికి రాజ్ ప్రముఖ్ (గవర్నర్) పదవి ఇవ్వటమే కాకుండా ఆస్తులను, నష్టపరిహారాన్ని రాజభరణాలు, చెల్లించేలా ఆమోద పత్రాలు చేసుకున్నారు. 1956 వరకు గవర్నర్ గా నిజాం ఉన్నాడు మరి అలాంటప్పుడు బిజెపి ,ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు హైదరాబాద్ సంస్థానము విమోచన జరిగిందనీ ఎలా చెబుతారో ?సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తప్పుగా హిందూ ముస్లింలకు జరిగిన ఒక సంఘర్షణగా చిత్రీకరించే దుష్ప్రచారాన్ని సిపిఐ పార్టీ ఎదుర్కొంటూ వాస్తవ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్తున్నది. దేశ స్వాతంత్ర పోరాటానికి, హైదరాబాద్ సంస్థానంలో జరిగిన భూస్వామ్య నిరంకుశ పాలనకు ఏనాడు మద్దతు తెలుపకుండా పాలకవర్గాలకు వత్తాసు పలికిన ఆర్ఎస్ఎస్ శక్తులు నేడు చరిత్రను కప్పివుచ్చి ప్రజలు చేసిన త్యాగాలను చెప్పకుండా చేసే అబద్ధపు ప్రయత్నాలను ఎండగడతామని తెలిపారు. ఆర్ఎ స్ఎస్ శక్తులకు ఈ దేశంలో జరిగిన ఏ ప్రజా పోరా టంతో సంబంధం లేకున్నాప్పటికిని ఆ చరిత్రను మత రంగు పులిమి విభజన రాజకీయాలు తీసు కువచ్చి రాజకీయ లబ్ధి పొందడానికి ప్రయత్నాలు చేస్తున్నది. ఇటువంటి దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు వారి తప్పుడు విష ప్రచారం ను తిప్పి కొట్టాలి. అదేవిధంగా హైదరాబాద్ సంస్థానంలో సాగిన మహత్తరమైన ప్రజా పోరాట చరిత్ర గురించి సామాజిక మాధ్యమాల ద్వారా యువతలోకి తీసుకెళ్తామని చెప్పారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి , సహాయ కార్యదర్శి స్టాలిన్ ,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి. వెంకటేశం, చందు నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు నేర్లకంటి శ్రీకాంత్, చంద్రమోహన్ గౌడ్,ఉమర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# వేలం పాటలో గణపతి లడ్డును దక్కించుకున్న పోతుల వినోద్ యాదవ్



మౌలాలి, మేజర్ న్యూస్ : హనుమాన్ నగర్ సెకండ్ బస్టాప్ వద్ద సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద శనివారం సాయంత్రం లడ్డూ వేలం వేశారు. ఈ వేలం పాటలో స్వామి వారి లడ్డూను రూ. 34 వేలకు కాంగ్రెస్ పార్టీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ దక్కించుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గణపతి లడ్డూ తనకు దక్కటం తన అదృాఎష్టమని సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి యేటా తాను ఏదో ఒక గణపతి మండపం వద్ద వేలం పాటలో లడ్డూ ప్రసాదం దక్కించుకుంటానని చెప్పారు. లడ్డూ ప్రసాదం దక్కించుకున్నప్పటి నుంచి ఆ గణనాథుడు ఆశీస్సులతో తనకు అంతా మంచి జరుగు తుంటుందని తెలిపారు. ఈ సంవత్సరం హనుమాన్ నగర్ సెకండ్ బస్టాప్ వద్ద గణనాథుని లడ్డూ ప్రసాదం తనకు దక్కడం ఎంతో సంతోషంగా ఉందని, ఇది తన అదృా ఎష్టమన్నారు. ఆ విఘ్నేశ్వరుడి దయతో ప్రజలు అందరూ ఎల్లవేళలా సంతోషంగా ఉండాలని, అంతా మంచి జరగాలని వినోద్ యాదవ్ ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన వినాయక విగ్రహ నిమజ్జనోత్సవంలో ఆయన పాల్గొన్నారు.

# మాన్ సూన్ లగ్జరీ సెలూన్ శాఖను ప్రారంభించిన నటుడు తేజ సజ్జా

## అన్ని బ్యూటీ సర్వీసులపై 30 శాతం డిస్కౌంట్ అందిస్తోంది



హైదరాబాద్, మేజర్ న్యూస్: న్యూఢిల్లీకి చెందిన మాన్ సూన్ సెలూన్ హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లో తన మొదటి సెలూన్ ను గ్రాండ్ గా ప్రారంభిస్తున్నట్లు సగర్వంగా ప్రకటించింది. పురుషులు,మహిళలు, పిల్లలకు విస్తృాఎతమైన సౌందర్య సేవలను అందించడానికి ఈ సెలూన్ ఏర్పాటైంది. కెరాస్టాస్ ఉత్పత్తులతో సహా అత్యున్నత స్థాయి ఉత్పత్తులను ఉపయోగించి అత్యంత నైపుణ్యం కలిగిన నిపుణులు ఈ సేవలు అందిస్తారు. అసాధారణ సేవలు, పరిశుభ్రత పట్ల నిబద్ధతతో పాటు, ఈ సెలూన్ తగినంత పార్కింగ్ కలిగి, విశాలమైన వాతావరణాన్ని అందిస్తుంది. వినియోగదారులు అత్యంత తక్కువ ధరలకే సౌందర్య చికిత్సలను ఆస్వాదించవచ్చు, ప్రత్యేక సభ్యత్వం తీసుకుంటే అదనపు ప్రయోజనాలు అందుతాయి.నగరం నడిబొడ్డున ఉన్న కొత్త హైదరాబాద్ శాఖ ఆధునిక డిజైన్ ను అంతర్జా తీయ స్థాయి సౌకర్యాలతో మిళితం చేసింది. హనుమాన్' సినిమాలో నటించిన నటుడు తేజ సజ్జా ఈ సెలూన్ ను ప్రారంభించారు .కొత్త సెలూన్ లో అందుబాటులో ఉన్న అత్యాధునిక ఫీచర్లు, నాణ్యమైన సేవలపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నమకా ఎంటర్ ప్రైజెస్ ఎండీ, మాన్ సూన్ సెలూన్ ఫ్రాంచైజీ యజమాని అభిషేక్ గుండవరం మాట్లాడుతూ, హైదరాబాద్ లో తొలి మాన్ సూన్ సెలూన్ ప్రారంభం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మాన్సూన్ సెలూన్ను ఈ శక్తివంతమైన, వినూత్న నగరానికి పరిచయం చేయడం నాకు చాలా సంతోషంగా ఉంది. ఈ మైలురాయి ఒక కొత్త అధ్యాయానికి నాంది పలికింది, ఇక్కడ మేము కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడానికి, హైదరాబాద్ నగర డైనమిక్ స్ఫూర్తికి ప్రతిధ్వనించే అసాధారణ అనుభవాలను అందించడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాన్ సూన్ సెలూన్ మేనేజింగ్ డైరెక్టర్ శుభి జొహారీ, టెర్రా ఇన్ఫ్రా ప్రాజెక్టు ఎండీ అర్జున్ గుండవరం తదితరులు పాల్గొన్నారు.

# శివ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైభవంగా నవరాత్రి వేడుకలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్ పల్లి డివిజన్ శివ గణేష్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఆదివారం అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ లో శివ గణేష్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు బాలు యాదవ్ అసోసియేషన్ సభ్యులు సోపాన్ రావు, నవీన్, నరసింహ, అప్పారావు, చందు సికిందర్, వెంకట్, శ్రీకాంత యాదవ్, సురేష్ , అక్రం, శ్రీను యాదవ్, గురప్ప, రాఘవేంద్ర, రఘువడివేలు, అప్పన, సుధాకర్, కృాఎష్ణ , అర్జున్, నాగరాజు, గోరఖ్ , ఫాయాద్, నాగరాజు, బాబు రావు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ సంస్థలోని ఆర్టిజన్లను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చాలి

## తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న 23,667 మంది ఆర్టిజన్ ఉద్యోగులను పర్మినెంట్ ఉద్యోగులుగా మార్చాలని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ (టీవీ ఏసి) జేఏసీ నేతలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ ఆవిర్భావ సభను ఉద్యోగులతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ కె ఈశ్వరరావు ,కన్వీనర్ ఎంఏ వజీర్ లు ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమ సమయంలో కాంట్రాక్టింగ్ ,ఔట్సోర్సింగ్ అనే పదం ఉండదని అందరినీ పర్మినెంట్ ఉద్యోగులుగా పరిగణిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. కానీ అధికారంలోకి వచ్చిన అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తన హామీని నిలువుకోలేదని ఆవేదన చెందారు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం తాము అధికారంలోకొస్తే ఆర్టిజనులను శాశ్వత ఉద్యోగులుగా మారుస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న 23 ,667 మంది ఆర్టిజన్లను పర్మినెంట్ చేయాలంటూ అసెంబ్లీ సమావేశాల్లోనూ గతంలో మాట్లాడినట్లు తెలిపారు. వివిధ సందర్భాల్లో గవర్నర్ లు సైతం తమ ప్రసంగాలలో ఆర్టిజన్ ఉద్యోగుల గురించి తెలిపినట్లు చెప్పారు. కానీ తమను పర్మినెంట్ చేయలేదని తెలిపారు. కనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన హామీ మేరకు విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా మారిస్తే ప్రభుత్వ ఖజానాపై పడే ఆర్థిక భారం అదనంగా ఏమి ఉండదని వెల్లడించారు. కనుక వెంటనే విద్యుత్ సంస్థల్లో పని చేస్తున్న ఆర్టిజన్ ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం పర్మినెంట్ ఉద్యోగులుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కో-చైర్మన్లు బి శంకర్, వి నరేందర్, సిహెచ్ ఎల్లయ్య, కోకన్వీనర్లు జి నాగరాజు, జి అరవింద కుమార్, వడ్ల తిరుపతి ,కోశాధికారి ఎస్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

# బన్సిలాల్ పేట్లో గణేష్ మండపలలో ప్రత్యేక పూజలు : సీఐ రాజు



డిప్యూటీ సిటీ ఇంచార్జ్ మేజర్ న్యూస్: బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలోని డి క్లాస్ లో ఉన్న బన్సీలాల్ పేట్ సేవా సంఘం సారథ్య ంలో శ్రీ సిద్ధి వినాయక ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యుల తో పాటు బండ మైసమ్మ నగర్ ఆలయంలో శివ శక్తి ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటు చేసిన గణనాధుల మండపాల ను నిర్వాహకుల ఆహ్వానం మేరకు విచ్చేసిన గాంధీనగర్ పోలీస్ స్టేషన్ సీ.ఐ.రాజు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. అనంతరం నిర్వాహకులు ఆయనని శాలువాతో సత్కరి ంచి తీర్థ ప్రసాదాలు అంద జేశారు.



# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల మున్సిపాలిటీ కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో 2,3 వార్డులు, 26,27 బూత్‌లలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని లింగోజిగూడెంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు రమణగొని శంకర్ హాజరై మాట్లాడుతూ 26, 27 బూతులలో ప్రతి కార్యకర్త సభ్యత్వం తీసుకొని ఇరుగుపొరుగు వారితో సభ్యత్వం చేయించి లింగోజిగూడెంలో అత్యధికంగా సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బత్తుల జంగయ్య గౌడ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దాసోజు బిక్షమాచారి, చౌటుప్పల మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య యాదవ్, సీనియర్ నాయకుల పంతంగి లక్ష్మణ రావు, పిల్ల బుచ్చయ్య, ఎర్ర గణేష్,పల్లె వెంకటరెడ్డి, కే దుర్గయ్య, బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్ దామోదర్ రెడ్డి,ఎర్రగోని సత్యనారాయణ మాజీ సర్పంచ్ రమణగోని దీపిక-శంకర్, మహిళా నాయకులు పంతంగి ఉమాదేవి, కడారి కల్పన యువమోర్చా నాయకులు శంకరయ్య పోలేపల్లి భాస్కర్, పంతంగి రంజిత్, బోడ మల్లేశం, వెంకటేష్, ఎర్రగోని వెంకటేశం,రాచకొండ బ్రహ్మచారి, బండారు రమేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

***మునుగోడు :*** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని




బిజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి బిజెపి శ్రేణులకు సూచించారు. శనివారం రాత్రి మండలంలోని ఇప్పర్తి గ్రామంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం 2024ను మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన సభ్యత్వం నమోదును లాంచనంగా ప్రారంభించినారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ సత్తా చాటడానికి బిజేపీ శ్రేణులు ఇప్పటినుంచే సమాయత్తం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్, జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, రాష్ట్ర భూ నిర్వాహకుల కన్వీనర్ భవనం మధుసూదన్ రెడ్డి,బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, బిజెవైయం జిల్లా కార్యదర్శి పులకరం సైదులు, దళిత మోర్చా మండల అధ్యక్షులు పందుల యాదయ్య, జిల్లా నాయకులు పగిళ్ళ బిక్షం, దళిత మోర్చా జిల్లా అధికార ప్రతినిధి మహేశ్వరం గోలయ్య,మండల పార్టీ ఉపాధ్యక్షుడు చోల్లేటి బ్రహ్మ చారి, ఏర్పుల క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

***నల్గొండ టౌన్ :*** నల్గొండ జిల్లా కార్యాలయంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం



2024 నల్గొండ పార్లమెంట్ స్థాయి సమావేశం ముఖ్య అతిథిగా విచ్చేసిన కర్ణాటక ఎమ్మెల్యే తెలంగాణ స్టేట్ ఇంచార్జ్ అభయ్ పటేల్. స్టేట్ సభ్యత్వ ప్రముఖ మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర సహ ప్రముఖ ధర్మారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# గణపతి విగ్రహాల వద్ద పూజలు, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భూధాన్ పోచంపల్లి మండల్ పురపాలక కేంద్రంలోని శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవస్థానంలో ఆదివారము అభినవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రోత్సవంలో భాగంగా మహా అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. అన్నప్రసాదం దాతలు రుద్ర బాలరాజు బాలమణి, విడెం విష్ణు విజయలక్ష్మి, భోగ కిరణ్ కుమార్ నవిత, జోగు లక్ష్మినారాయణ వర్షిత సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదాతలకి యూత్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘము ఉపాధ్యకులు గుజ్జ సత్యం, దేవాలయ అధ్యక్షులు కడవేరు వెంకటేష్, అభినవ యూత్ అధ్యక్షులు జోగు రవీందర్, కార్యదర్శి వేముల నరేష్, కోశాధికారి వల్లల బాలరాజ్ ,సహాయ కార్యదర్శి మహేశరం, ప్రసాద్, సహాయ కోశాధికారి కొయ్యడ లింగస్వామి ,క్రీడాల కార్యదర్శి గుజ్జ పద్మ ఋషి, సిద్దుల దయాకర్, సాంస్కృతిక కార్యదర్శి గుండు శ్రీధర్, బిజ్జ బాలకృష్ణ, గంజి నర్సింహా దేవాలయ కమిటీ కార్యదర్శి సీత కృష్ణ,దొర్నాల కరుణాకర్ పాల్గొన్నారు.

***యువజన జేఏసీ ఆధ్వర్యంలో***



భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో యువజన జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ ఉత్సవాలలో భాగంగా ఆదివారము మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నదాతలు కౌన్సిలర్ కర్నాటి రవి, కర్నాటి నరసింహ దంపతుల చేత ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జేఏసీ అధ్యక్షుడు గుండు మధు ,సభ్యులు భోగ కిరణ్ ,భోగ మధు ,వాళ్ళందాస్ అమరేందర్ ,గంజి రాజు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

***చింతపల్లి :*** ప్రజలు ప్రతి ఒక్కరూ దైవచింతన కలిగి ఉండాలని చింతపల్లి మాజీ ఎంపీపీ, నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొండూరు. భవాని పవన్ కుమార్ అన్నారు. ఆదివారం మాల్ వెంకటేశ్వర్ నగర్ లోని సాయి రుద్ర గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరము అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ పూజా అన్నదాన కార్యక్రమంలో జిల్లా నాయకులు అంగరేకుల. గోవర్ధన్, మాస. భాస్కర్, గ్రామ పెద్దలు, వ్యాపారస్తులు , రుద్ర అసోసియేషన్ సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు అదేవిధంగా గోడకొండ్ల గ్రామంలో వివిధ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. గోడకొండ్ల రిజర్వాయర్లో ఏర్పాటుచేసిన మండపం వద్ద అన్నప్రసాద కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా మండలంలోని అన్ని గ్రామాలలో మండపాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొల్లపల్లి గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో సోమవారం సాయంత్రం ప్రత్యేక పూజా కార్యక్రమాలు, లడ్డు వేలంపాట ఉంటుందని గొల్లపల్లి



గ్రామ గణేష్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.. సోమవారం నాడు వివిధ గ్రామాలలో గణేష్ నిమజ్జనానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆదివారం నాడు మాల్ వ్యవసాయ మార్కెట్ ఆవరణలో ఏర్పాటు చేసిన బొజ్జ గణపయ్యకు ప్రత్యేక పూజలు నిర్వహించి, నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు. కూరగాయల వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.

# నీలిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పౌరపాలక కేంద్రంలో ఆదివారము నీలిమ హాస్పిటల్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 200 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ స్నేహ మల్లిక, ఇన్చార్జి భరత్ తదితరులు ఉన్నారు.

# సాధారణ ఎన్నికలను తలపించిన చేనేత కార్మిక సంఘం ఎన్నికలు





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో శ్రీ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో నిర్వహించిన చేనేత కార్మిక సంఘం ఎన్నికలు సాధారణ ఎన్నికలను తలపిస్తూ ప్రశాంతంగా ముగిసాయి.ఆదివారం ఉదయం 8 గంటలనుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించిన చేనేత కార్మిక సంఘం ఎన్నికలలో మొత్తం 2555 ఓట్లకు గాను 2060 ఓట్లు పోలయ్యాయని , మరుసటి రోజు ఓట్ల లెక్కింపు అనంతరము ఫలితాలు వెల్లడించనున్నట్లు ఎన్నికల నిర్వహణ అధికారులు సీత శ్రీరాములు,అంకం మురళి తెలిపారు.

# జిట్టాకి కొవ్వొత్తులతో ఘన నివాళి

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలో తెలంగాణ ఉద్యమనేత జిట్టా బాలకృష్ణారెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని పార్టీలకతీతంగా శనివారము రాత్రి స్థానిక నేతాజీ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు సుమారు 200 మంది అభిమానులు ,నాయకులు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి ఘన నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కొమ్ము భాను చందర్, పైసాగోని వెంకటేష్, యాదిరెడ్డి, బాల నరసింహ, నరేందర్ రెడ్డి, రామకృష్ణ,బాలం రామకృష్ణ, చేరాల నిఖిల్, శ్రీకాంత్, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

### వెల్మజాల గ్రామంలో

# వాటర్ ప్లాంట్ ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



గుండాల, మేజర్‌న్యూస్ : మండలంలోని వెల్మజాల గ్రామంలో వాటర్ ప్లాంట్‌ని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు గ్రామానికి విచ్చేసినటువంటి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు డప్పులు కోలాటాలతో గ్రామస్తులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు అనంతరం వెల్మజాల గ్రామంలోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. పలు వినాయకుడి మండపాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం గుండాల మండలంలోని మాసానిపల్లి, రామారం, గుండాల మండల కేంద్రంలో పలు వినాయకుడి మండపల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి, ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదగిరి గౌడ్ గుండాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రామిరెడ్డి, హబ్ కమిటీ మెంబర్ ఎండి షర్ఫుద్దీన్, గుండాల గ్రామ శాఖ అధ్యక్షులు అన్నేపర్తి యాదగిరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదగాని రామచంద్రయ్య, పొడిచేటి వెంకన్న, ఇమ్మడి దశరథ, దేవన బోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# నాగార్జునకొండ సందర్శించిన హైకోర్టు న్యాయమూర్తి



నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : ప్రపంచంలోనే రెండవ ఐలాండ్ పురావస్తు మ్యూజియం అయిన నాగార్జునకొండను ఆదివారం తెలంగాణ హైకోర్టు న్యాయ మూర్తి కె.సుజన కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా నాగార్జునకొండ మ్యూజియం సందర్శించిన అనంతరం నాగార్జున కొండపై ఉన్న పునర్నిర్మిత కట్టడాలైన సింహాల విహారము, మహాస్థూపము, అశ్వమేధ యజ్ఞశాల మొదలగు ప్రాచీన కట్టడాలను సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునకొండ చారిత్రక విశేషాలను వివరించారు. వీరితోపాటు స్థానిక సీఐ బీసన్న, ఎస్సై సంపత్ గౌడ్, నిడమనూరు కోర్టు సూపరింటెండెంట్ చంద్రశేఖర్ శర్మ, ఆర్ఐ దండా శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షుడిగా కాసం చక్రధర్




నాగారం, మేజర్‌న్యూస్ : నాగారం మండల పీఆర్టియుటీఎస్ మండల అధ్యక్షులుగా కాసం చక్రధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం నాగారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా అధ్యక్షులు జ్యోతుల చంద్రశేఖర్ ప్రధాన కార్యదర్శి చింతా రెడ్డి రామలింగారెడ్డి పత్రిక సంపాదకుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మండల ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ రఫీ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా బానోతు బాలాజీ నాయక్ కార్యదర్శి కంచనపల్లి శ్రీనివాస్ చారి మహిళా ఉపాధ్యక్షులు పోరెడ్డి హైమావతిలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు రాపర్తి నరేష్, దండగుల ఎల్లయ్య, గుండేటి లక్ష్మణరావు, కొనతం మల్లయ్య, అశోక్ రెడ్డి, దొంగరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

### మునుగోడు సెంట్రల్ లైటింగ్ ఫుట్ పాత్ నిర్మాణం

# రోడ్ వెడల్పు 50 ఫీట్లా లేక 90 ఫీట్లా...?

- మునుగోడు ప్రజల కళ నేరవేరేనా....?
- అయోమయంలో మునుగోడు ప్రజలు...!
- రోడ్ వెడల్పు ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నాయకుల ఒత్తిడి తో వెనక్కి తగ్గినట్లు గుస గుసలు...?
- ఇంతకీ సెంట్రల్ లైటింగ్ నిర్మాణం ఎంత వరకు...?



మునుగోడు, మేజర్‌న్యూస్ : మునుగోడు మండల కేంద్రం పేరుకే నియోజకవర్గం కానీ ఏలాంటి అభివృద్ధికి నోచుకోక చాలా వెనుకబాటుకు గురి అయిందని అందరికీ తెలిసిన విషయమే. అభివృద్ధికి ఆమడ దూరంలో మునుగోడు నియోజకవర్గం ఉన్నదని జగమెరిగిన సత్యం. ఇకనైనా రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, నియోజకవర్గం ఎంఎల్ఏ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కావడంతో అభివృద్ధి పై ఆశలు ఇప్పుడిప్పుడే చిగురిస్తున్నాయి. దీంతో వెనుకబాటుకు గురి అయిన మునుగోడు నియోజక వర్గం అభివృద్ధి పై ఇటీవల దృష్టి పెట్టిన అధికార పార్టీ ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏ విధంగా అయిన మునుగోడును అభివృద్ధిని చేయాలనే దృఢ సంకల్పంతో కంకణం కట్టుకున్నారనీ స్థానికులు చెబుతున్నారు. అందులో భాగంగానే ఇటీవల మునుగోడు మండల పరిషత్ కార్యాలయం నుండి నల్గొండ రోడ్ రైస్ పెట్రోల్ బంక్ ల వరకు సెంట్రల్ లైటింగ్ తో పాటు పుత్ పాత్ నిర్మాణంనకు శంకుస్థాపన చేశారు. అప్పటి నుండి మునుగోడు ప్రజలు అయోమయంలో పడినట్లు విశ్వసనియ వర్గాల సమాచారం. ఇంతకీ రోడ్ వెడల్పు 50 ఫెట్లా లేదా 90 ఫీట్ల పోతుంది అని గుస గుసలు ప్రారంభం నేటికీ ఒకరి చెవులు ఒకరు కోరుకుంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ఇందులో కొంత మంది అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్లు ఇబ్బందులు పడుతున్నట్లు కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. రోడ్ వెడల్పుతో మాకు ఎక్కడ ఏసరు వస్తుంది ఏమోనని ఎంఎల్ఏనే తప్పు దోవ పట్టించే పనిలో ఉన్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాల సమాచారం. రోడ్ వెడల్పు ఎంత ఎక్కువ తీస్తే అంత మంచిగా సెంట్రల్ లైటింగ్‌కు, పుట్ పాత్‌కి బాగుంటుందని స్థానికులు చెబుతున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా వెనుక బాటుకు గురి అయిన మునుగోడును ఎంఎల్ఏ రాజన్న అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తుంది అనడానికి సమయం ఆసన్నమైంది ప్రజలు కొండంత ఆశతో ఎదురు చూస్తున్నారు. కానీ కొంత మంది కింది స్థాయి కాంగ్రెస్ నాయకుల అభిప్రాయానీకి ఎమ్మెల్యే పులి స్టాప్ పెట్టి అందరి బాగుకోసం నిర్ణయం తీసుకోవాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు. ఏది ఏమైనా మునుగోడు మండల కేంద్రాన్ని సెంట్రల్ లైటింగ్, పుట్ పాట్ నిర్మాణం చేసి మునుగోడు ప్రజల చిరకాల కోరికను ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నెరవేరుస్తామని ఎదురుచూస్తున్నారు. ఇది ఏ మేరకు సాధ్యం చేస్తారో వేచి చూడాల్సిందే మరి.

# స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం కుటుంబ సమేతంగా దర్శించుకున్న సిహెచ్.నవీన్ కుమార్ తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్సీ తెలంగాణ ఆలయ ఈవో భాస్కరరావు దర్శన ఏర్పాట్లు గావించి దర్శనానంతరం వీరికి ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా ఆలయ ఈవో భాస్కరరావు వీరికి శ్రీ స్వామి వారి ప్రసాదం అందజేశారు.



# రైతులకు ఖరీఫ్ పంటకు నీటి ఇబ్బంది రానీయం

### గండ్లు పడిన చెరువు కట్టల మరమ్మత్తులకు వెంటనే నిధులు విడుదల చేస్తాం

### కేంద్రం సహాయం కోసం ఎదురు చూస్తున్నాం

### నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

### చిలుకూరు మండల సమీపంలో రెడ్లకుంట మేజరుగుపడ్డ గండి పనుల పరిశీలన





కోదాడ, మేజర్‌న్యూస్ : ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులకు ఖరీఫ్ పంట ఎండి పోకుండా నీరు అందిస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. చిలుకూరు మండలంలోని ఆర్లగూడెం రామనగర్ సమీపంలో ఎన్ఎస్పి రెడ్లకోట మేజర్ కాలువకు పడ్డ గండినీ ఆదివారం పరిశీలించారు. కోదాడ నియోజకవర్గంలో నడిగూడెం మండలం కాగిత రామచంద్రపురం, చిలుకూరు మండలం ఆర్లగూడెం వద్ద, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో సమీపంలో ఎడమకాల పడిన గండ్ల మరమ్మత్తుల పనులు పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో నష్టం అంచనాను కేంద్రానికి నివేదించామని, సాయం కోసం ఎదురు చూస్తున్నామని మంత్రి తెలిపారు. వారం రోజులలో పూర్చివేసి వరి పంటకు నీరు అందిస్తామన్నారు. చిలుకూరు మండలం నారాయణపురం, హుజూర్‌నగర్ మండలం బూరుగడ్డ, చౌటపల్లి, చెరువులు తెగి దిగువ ప్రాంతాల రైతులు నష్టపోయారని ఆవేద వ్యక్తం చేశారు.నష్ట పోయిన రైతులను ఆదు కుంటామని హామీ ఇచ్చారు. ప్రజా ప్రభుత్వంలో ఎవరికి ఇబ్బంది రానీయమన్నారు. మంత్రి వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, నీటిపారుదల శాఖ అధికారులు, చిలుకూరు మండల రెవెన్యూ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, వంగవీటి రామారావు, బొలిశెట్టి నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

### బరాఖత్‌గూడేం ఎన్ఎస్‌పీ కాలువలో

# గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అనుమతులు లేవు

### ఎస్ఐ ప్రవీణ్ కుమార్



మునగాల, మేజర్‌న్యూస్ : మండలంలోని బరాఖత్‌గూడేం ఎన్ఎస్‌పీ కాలువలో గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అనుమతులు లేవని ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. మండల ప్రజలు విగ్రహాలు తేవద్దని తెలిపారు. మండల ప్రజలు సహకరించాని తెలిపారు.